
MVS
PUBLICATIONS
ఎ మినిట్ ఇన్ హెల్
మధుబాబు

# ఎ మినిట్ ఇన్ హెల్

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

---

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

[కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.]

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# ఎ మినిట్ ఇన్ హెల్

"…..బిందు, అటు చూడు" వేలు పెట్టి చూపిస్తూ అన్నాడు షాడో.

తల తిప్పిన బిందుకు బంతి ఆట ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలు కన్పించారు. కిలకిలా నవ్వుతూ, కేరింతలు కొడుతూ... బంతి ఆట ఆడుకోవటం కోసమే తాము పుట్టామన్నంత దీక్షతో ఆడుకుంటున్నారు.

"బిందూ! మనం వివాహం చేసుకుందాం" ఉన్నట్లుండి అన్నాడు షాడో.

"ఏమిటి కథ? పెళ్ళి మీదికి పోయింది అయ్యగారి మనసు?" గాలికి చెదిరి ముఖం మీద పడిన ముంగురులు వెనక్కు తీసుకుంటూ, చిలిపిగా అన్నది బిందు.

మౌనంగా వుండిపోయాడు షాడో. తదేకంగా ఆ పిల్లల వంకే చూడసాగాడు. అతని హృదయంలో చెలరేగుతున్న భావాలను కనిపెట్టింది బిందు. మరుక్షణం ఆమె కనులు చెమ్మగిల్లాయి.

బిందు - ఢిల్లీ సెక్రటేరియట్‌లో పని చేస్తున్న ఒక ఆఫీసర్ కూతురు. ఏకైక సంతానం. బి.ఏ. చదువుతూ స్నేహితులతో 'రాంపూర్ సెక్టర్'కు పోయిందొకసారి. అక్కడి ప్రకృతి సౌందర్యాలకు మైమరచి, స్నేహితులను వదిలి దూరంగా పోయింది. చీకట్లు ముసురుకుంటున్నాయని గ్రహించకుండా ఎంతో సేపు అలా వంటరిగా విహరించింది. చీకటి పడిన తర్వాత

తిరిగివస్తూ దారితప్పి చైనా బోర్డర్ లో ప్రవేశించి అక్కడున్న సైనికుల చేతికి చిక్కి పోయింది. మూడు సంవత్సరాలపాటు వారి చేతుల్లో కీలుబొమ్మలా బ్రతుకు కొనసాగించింది. ఎప్పటికైనా వారిని నాశనం చెయ్యాలన్న పట్టుదలతో ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదామె.

ఆ సమయంలోనే ఒక మిషన్ మీద చుంకింగ్ గారిజన్‌లో ప్రవేశించాడు షాడో. అనుకోకుండా ఆమెతో పరిచయమయింది. తన తోటి ఏజెంటును షెంగాల్ మిలటరీ జైలు నుంచి తప్పించి తీసుకువస్తూ, బిందూను కూడా భారతదేశం చేర్చాడు. వారి పరిచయం క్రమంగా పూచి పువ్వులు వేసింది.

షాడో దగ్గరికి జరిగి, అతని చేతిని అందుకొని బుగ్గలకు ఆనించుకున్నది బిందు. "రాజూ! చైనా సైనికుల చేతుల్లో మలినమయిన ఈ శరీరానికి పెళ్ళిచేసుకునే యోగ్యత లేదు. నా మనస్సు నీకు ఎప్పుడో అర్పించాను. ఈ జన్మకు యింతే ...." వెచ్చటి కన్నీటిబొట్లు నెమ్మదిగా ఆమె బుగ్గల మీదికి జారాయి.

"ఛ....ఛ....ఏడుస్తున్నావా?" అంటూ ఆమె కన్నీరు తుడిచి, దగ్గరకు లాక్కున్నాడు షాడో.

చిన్నగా హారన్ - మోగించుకొంటూ వారున్నచోటికి సమీపంలో వచ్చి ఆగిందొక తెల్లని అంబాసిడర్ కారు. డ్రయివర్ కిందికి దిగి వెనుక తలుపు తెరిచి పట్టుకున్నాడు. కోటు మడతలు సరిచేసుకొంటూ ఠీవిగా

కిందికి దిగి షాడో బిందులు కూర్చున్న చోటికి వచ్చారు - కులకర్ణి. డైరక్టర్ ఆఫ్ సెంట్రల్ ఇన్వెష్టిగేషన్ బ్యూరో.

ఆయన్ను చూడగానే దూరంగా జరిగి కూర్చున్నారు షాడో, బిందులు.

"బాస్! ఇంత అన్యాయం పనికిరాదు. మమ్మల్ని డిస్టర్బ్ చేయటం దారుణం'' నవ్వుతూ ఆహ్వానించాడు షాడో.

"సారీ ఫర్ ది డిస్టర్బెన్స్'' అంటూ వారి మధ్య కూర్చున్నారు కులకర్ణిగారు.

"ఏమమ్మా బిందూ....కులాసాగా వున్నావా? మొన్న హైదరాబాద్[1] నుంచి ఐ.జి.పి. రిపోర్టు పంపాడు. అందులో ఒక పేజీఅంతా నీ గురించే వ్రాయబడివుంది'' బిందు వైపు చూస్తూ అన్నారు.

సిగ్గుతో ముఖం ఎర్రపడగా, తలవంచుకొంది బిందు. అది చూసి గలగలా నవ్వాడు షాడో.

"ఏం సార్, షికారుకు వచ్చారా? మంజు, గోపి ఏరి?'' కులకర్ణిగారి పిల్లలను గురించి అడిగాడు.

---

[1] (బిందు, షాడోలు హైదరాబాద్ లో చేసిన ఎడ్వెంచర్ మధుబాబు రచన "సీక్రెట్ ఏజెంట్ మిస్టర్ షాడో" లో వివరించబడింది.)

"లేదు రాజు, నీ కోసమే వచ్చాను. కొన్ని విషయాలు మాట్లాడాలి' జేబులో నుంచి స్పెన్సర్ సిగార్ బయటికి తీస్తూ అన్నారు కులకర్ణి.

వారు మాట్లాడబోయే విషయాలు ఎటువంటివో బిందుకు బాగా తెలుసు. ఆయన ఆ మాట అనగానే లేచి నిలబడింది.

"రాజు! మీ కాన్ఫరెన్స్ అవగానే యింటికి రా భోజనం అక్కడే చేద్దువు గాని" అని అక్కడికి వందగజాల దూరంలో పార్క్ చేసిన జాగ్వార్ స్పోర్ట్స్ కారు వైపు అడుగులు వేసింది.

పాంటు జేబులో నుంచి పనామా సిగరెట్ పాకెట్టు తీసి, బాసిపట్టు వేసికొని, సిగిరెట్టు వెలిగించాడు షాడో.

సిగార్ వెలిగించకుండా అలాగే నోట్లో వుంచుకొని, చిన్నగా దగ్గి, గొంతు సవరించుకున్నారు కులకర్ణి. అది చూసి చెప్పబోయే విషయం చాలా సీరియస్ మాటర్ అని గ్రహించి, మరింత అటెంటివ్‌గా వినటానికి సిద్ధపడ్డాడు షాడో.

"రాజు! ప్రపంచంలో అణ్వాయుధాల తయారీ మితిమీరి పోతోంది. పెద్ద దేశాలతో పాటు, చిన్న చిన్న దేశాలు కూడా తమ ప్రజాసంక్షేమ పథకాలను పక్కన పెట్టి అణ్వాయుధాలు సేకరించుకోవటమో, లేక తామే తయారు చేసుకోవటమో, మొదలు పెట్టాయి."

"ఆదినుంచీ మనదేశం శాంతి సంస్థాపనకే కంకణం కట్టుకొని వుంది. అందుకు సూచనగా మనదేశంలో అణ్వస్త్రాల తయారీ గాని, ఇతర దేశాల నుంచి సేకరించుకోవటం గానీ చేయకూడదని నిర్ణయించటం జరిగింది."

"మనం ఈ శాంతి సిద్ధాంతాన్ని నమ్మి, అణ్వాయుధాలు సమకూర్చుకోకపోవటం ఒక బలహీనతగా భావించాయి మన పొరుగుదేశాలు. అనేక సార్లు మన భూభాగాలను కబళించటానికి ప్రయత్నించాయి. భారత వీర కుమారుల శౌర్యసాహసాల ముందు నిలువలేక, చావు దెబ్బలు తిని వెనక్కు మరలాయి. అణ్వాయుధాలు లేకపోయినా, మన సైనిక శక్తి ఏ దేశానికి తీసిపోదనీ మన జవాన్ల శౌర్యం ముందు అందరూ తీసికట్టేనని గ్రహించాయి. అందుకే మనలను జయించాలంటే అణ్వాయుధాలు అవసరమని గ్రహించి వాటి తయారీకి పూనుకొన్నాయి."

"మన మొట్టమొదటి శత్రువు చైనా, ఈ విషయంలో ముందంజ వేసింది. బయటికి చిన్న చిన్న యావరేజ్ బాంబులు తయారు చేస్తున్నట్లు నటించినా, నిజంగా చాలా శక్తివంతమైన అణుబాంబులను తయారు చేసుకుందని మనకు చేరిన వార్తలు తెలియచేస్తున్నాయి. ఇంకో రెండు సంవత్సరాలలో ప్రపంచాన్నంతా ఒకేసారి ధ్వంసం చేయగల బాంబుల్ని నిర్మించే శక్తీ, విజ్ఞానం సంపాదించిందని కూడా ఆ వార్తలు తెలియజేశాయి."

"అణుబాంబులు తయారు చేయకూడదని నిర్ణయించుకొని అందరి మన్నలనూ పొందాం. అంతవరకూ బాగానే వున్నది. కాని ఇప్పుడు చైనా తన బాంబులతో మన మీద విరుచుకుపడితే మన గతి ఏమిటి? యుద్ధంలో ఒకరిద్దరు సైనికులు గాయపడితేనే బాధపడే మనం, ఆటంబాంబుల దాడిలో కోట్లాది ప్రజలు మరణిస్తుంటే చూసి సహించగలమా?"

అంతవరకూ మౌనంగా ఆయన మాటలు వింటున్న షాడో తన మనసులో అడుగు పెట్టిన అభిప్రాయాన్ని వెల్లడించాడు. "సార్....భారతదేశం మీద దాడి చేయటానికి కావాల్సిన అస్త్రాలు సమకూర్చుకోవటానికి ఇంకో రెండు సంవత్సరాలు కావాలన్నారు కదా, ఈ రెండు సంవత్సరాలలోనూ చెప్పలేని మార్పులు రావటానికి అవకాశం వుంది కదా? ఏమో! చైనా ప్రభుత్వమే తన మనస్సు మార్చుకోవచ్చు" అన్నాడు.

"యువార్ కరెక్ట్ రాజు. అది సంభవమే. కాని చైనా విషయంలో కాదు. చైనాలోని పిశాచపాలకుల మనస్సులు రెండు సంవత్సరాలలో కాదు గదా. రెండు యుగాలైనా మారవ్. అయితే నువ్వన్నట్లు ఈ రెండు సంవత్సరాలలోనూ భారతదేశమే తన మనస్సు మార్చుకొని అణుబాంబులు తయారు చేస్తుందేమోనని భయపడుతున్నాడు డాక్టర్ హుయత్సాన్."

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=721**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**